ఆరేళ్ళ క్రితం - అనుపమ నా క్లాస్మేట్ అనూ నాకున్న ఒకే ఒక గరల్ ఫ్రెండ్. ఆమె నా 'హృదయ నియంత' కూడా.

ఎందుకో ఆ రోజుల్లో అనూని చూడకుండా ఉండలేకపోయే వాడిని. ఎన్ని కబుర్లో మా మధ్య. ఎందరినో ఏడిపిస్తూ కల్సి నవ్వుకునేవాళ్ళం. కాలేజీ రోజుల్లో క్లాసులెగ్గొట్టి కారమ్స్ ఆడే వాళ్ళం. లైబ్రరీ పార్కులో చెస్ బోర్డు పేర్చేసేవాళ్ళం. శలవు రోజుల్లో నా స్నేహితుడు ప్రభాకర్ ఇంట్లో కల్సుకునేవాళ్ళం.

ఎన్నో విషయాలు ఎంతో స్వేచ్ఛగా మాట్లాడుకున్నాం అనూ, నేనూ. కాని, 'నా ప్రేమ' వెల్లడి కాకుండానే వెళ్ళిపోయాయి మేం చదువుకున్న ఆ రోజులన్నీ.

ఆరేళ్ళ తర్వాత ఆఫీసు పని మీద నేను ఆంధ్రాకి రావడం, సబ్బంపురం అనే పల్లెటూరిలో ఆమె టీచర్ జాబ్ చేస్తోందని తెల్సి, ఆశ్చర్యంతో అక్కడికి బయలుదేరాను.

అనుపమ ఇప్పుడెలా వుందో? నన్ను గుర్తు పడుతుందా?

ఇంకా ఇదివరకులానే వాదిస్తుందా?! లేక 'ఆరిందా'లాగా మారిందా!!

నాకు తెలియకుండానే పెదవులపైకి నవ్వులొచ్చేయడంతో నా ఎదురుగా వస్తున్న మనిషి నాకేసే వింతగా చూడసాగాడు. రవంత సిగ్గుపడి వడి వడిగా అడుగులేశా సబ్బంపురం ఊళ్ళోకి.

ఎక్కువగా ఆమె తలపు నవ్వునివ్వందే ముందుకు పోదు. ఈ చిన్ని చిరునవ్వునే ఆ రోజుల్లో 'కులుకు' అని పిల్చుకుంటూ తృప్తి పడేవాడిని.

భుజంపై చెయ్యి పడడంతో ఉలికిపడి తల తిప్పాను.

పిటీ! తారకరామం! నా క్లాస్మేట్.

తన అర్థంలేని వాగుడుతో మా ఏకాంతాల్ని ఎన్నింటినో డిస్ట్రబ్ చేసేస్తూంటే అనూ సమక్షంలో నేనే 'పి.టీ.' అనే నిక్ నేమ్ తగిలించాను తారకరామ్‌కి.

మేం ముగ్గురం వున్నప్పుడు మాటల్లో ఎక్కువగా 'పిటీ'ని ఉపయోగించేవాళ్ళం అనూ, నేను.

నేను 'పిటీ' అనగానే అనూ నా కేసి చూసి నవ్వడం, తిరిగి అనూ అనగానే నే నవ్వడం పాపం ఆ పిచ్చి తుగ్లక్ (పి.టి.)కి తెలియకుండానే జరిగిపోయేది.

"ఏమిటీ! అప్పుడే మర్చిపోయారా?" ఆశ్చర్యంగా చూస్తూ అడిగాడు.

"మనం ఇదివరకు 'నువ్వు- నువ్వు' అనుకొనేవాళ్ళం; ఇప్పుడేమిటి కొత్తగా ఈ మన్నింపు?" నవ్వుతూ అడిగాను.

"ఏమో మర్చిపోయినట్టు కన్పిస్తుంటేనూ. ఊ... ఏంటి ఎక్కడుంటున్నారు"

"నువ్వేంటి ఇక్కడున్నావ్?" మళ్ళీ ఇదివరకులా అనూని కలవనీయకుండా అడ్డుపడతాడేమోనని మనసులో భయపడుతూ అడిగాను.

"ఇదేగా, మా అత్తారూరు" ముఖం వెలిగిపోతూండగా జవాబిచ్చాడు.

"మావ కూతురినే చేసుకున్నావా?"

అవునన్నట్టుగా తల ఊపి ఈ చెంప నుంచి ఆ చెంప వరకూ నవ్వేడు.

తారకరామ్‌కి, దళితకి పెళ్ళవడానికి పరోక్షంగా నేనే సహాయం చేశానేమో! అప్పట్లో దళిత మాకు ఓ ఏడాది జూనియర్. ఆమెని గాఢంగా ప్రేమించేసి, ఇంట్లో వాళ్ళు ఒప్పుకోకపోతే నన్నేలో వున్న తన ప్రేమ కథని నాతో చెప్పుకుని రెండు మూడు 'పేరులేని ప్రేమ లేఖల్ని' నాతో వ్రాయించుకు తీసికెళ్ళినట్టుగా గుర్తుంది నాకు.

పిచ్చి తుగ్లక్ అనుకున్న తారక రామ్ తాను ప్రేమించినదళితని పొందగలిగాడు.

మరి నేను?



ఇప్పటికీ నా మనసులో అనూ 'పిరికివాడి ప్రేయసి' లానే మిగిలిపోయింది.

అవును. ఆ పిరికివాణ్ణి నేనే. చదువుకునే రోజుల్లోనే నాలాంటి వాడికి ఇలాంటి ప్రేమలు పనికిరావు అని తెలిసి కూడా ఆమెని ప్రేమించాను. అప్పట్లో నన్ను మనస్ఫూర్తిగా ప్రోత్సహించినవాడు ప్రభాకర్ ఒక్కడే. అనూ ఇంటి పక్కనే ప్రభాకర్ ఇల్లు కూడా. ఆమె సినిమాకెళ్తున్నట్టుగా ముందుగా తెలిస్తే మా ఇంటికొచ్చి నన్నూ లాక్కెళ్ళేవాడు. కావాలని మా మధ్య ఎన్నో ఏకాంతాల్ని కల్పించేవాడు. నా మాటల్లోనూ, చేష్టల్లోనూ అనూపట్ల నాకున్న అభిమానాన్ని ఆమె గమనించిందో లేదో సరిగా చెప్పలేను కాని, తారకరామ్‌లాంటి వాళ్ళు మాత్రం 'ఫణి అనుపమ అంటే పడి ఛస్తాడు' అని అనుకోవడం నా చెవి దాటిపోలేదు.

"ఇంకా ఏం మారలేదు మీరు, ఆ పరధ్యానం, వంకర పాపిడి అలాగే వున్నాయి"

తారకరామ్ మాటలకి ఉలిక్కిపడి ఇహంలోకొచ్చాను.

"నేనేమన్నానో విన్నారా?"

ఏమిటన్నట్టుగా చూశాను.

"ఈ పూటకిమీరు మా ఇంట్లో వుండిపోతున్నారు. అర్థమైందా? పదండి"

నా చేతిని పుచ్చుకుని ముందుకు నడిచాడు.

కోరమాండల్ సిమెంట్స్ లిమిటెడ్ వారి భీమ సిమెంట్

# ఓ హృదయంలేని ప్రియురాలా!

— జెట్



ఇంతలో చిన్న కలకలం. "తూర్పువీధిలో కొంపలంటుకున్నాయ్ రండ్రోయ్" కొంత మంది జనం అరుస్తూ మా ముందు నుంచి పరుగెత్తారు. తారకరావ్‌లో కంగారు కొట్టొచ్చినట్టుగా కనబడుతోంది. వాళ్ళ ధాన్యపు గాదెలు అక్కడే వున్నాయట.

"ఈ ఊళ్ళో న్యూ కాలనీ వుందా?" అతడి గాభరాని పట్టించుకోకుండానే ఎంక్వయిరీ మొదలు పెట్టాను.

"అందులో నా క్లాస్మేట్...ఎవరంటే...ఊ..." కావాలనే అనుపమ పేరుని మర్చిపోయాను.

"అనుపమా?" నిముగ్గా అడిగాడు.

"ఆ...యస్...అనుపమ...ఆమె వుండేదెక్కడ?"

"అదిగో, ఆ తెల్లటి బంగ్లాలో వుంటోంది" దూరంగా చూపిస్తూ చెప్పాడు. ఒక్కసారిగా ఎగిరి ఆమె వద్ద వాలాలనిపించింది. 'థ్యాంక్ గాడ్! అమ్మా నేనూ ఇప్పుడు ఒకే ఊరిలో వున్నాం. ఆమె ఈ గాలినే పీలుస్తోంది' తృప్తిగా ఊపిరి పీల్చి వదిలాను.

అప్పటికే తారకరావ్ అక్కడ లేదు. కనీసం వెళ్ళే ముందైనా పాత ప్రెసిడెంట్ గారింటికి రమ్మని చెప్పి పరుగెత్తినట్టుగా గుర్తొచ్చింది. అంతా నా మంచికే! నాలో నేనే నవ్వుకుని ముందుకు నడిచా. దూరం తగ్గేకొద్దీ నా గుండెచప్పుళ్ళు నాకే విన్పించేలా వున్నాయి. ఇది వరకూ అంతే! అనూని చూడబోయేముందు, ఆమెతో మాట్లాడే ముందు నా గుండె వేగంగా కొట్టుకునేది.

ఆమె నాకు ఓ కిక్కులాంటిది. అందుకే ఏళ్ళు గడచినా ఇంకా ఆ తొలి ప్రేమ భయం పోలేదు నాలోంచి.

కె.అనుపమ, ఎం.ఎ.

నేమ్ ప్లేట్ చూసి మనసులోనే అభినందించాను.

"మీరు బి.ఎస్‌సి. చదువుకున్నా బి.ఏ.నాటి భావాలే మీవి"

అప్పట్లో ఆమెని అలా రెచ్చేవాడిని. నవ్వేది.

ఆమెలో నాకు నచ్చిన గుణాల్లో ఆ నవ్వొకటి. ఆమెముఖంపై ఎప్పుడూ చిరునవ్వులుంటాయ్. చివరికి ఎవర్నయినా తిట్టాలొచ్చినా ఆ నవ్వుని దాచుకోలేదేమో నవ్విస్తుంది.

'ఎప్పుడో చూశాను ఆ నవ్వు మొహాన్ని. ఇప్పుడెలా వుందో?' అనుకుంటూ తలుపు తట్టాను చిన్నగా.

అసలు ఆమె నన్నుగుర్తు పెట్టుకుందా? ఆహ్వానిస్తుందా? అవమానిస్తుందా? ఒక్కసారిగా నాలో ఎన్నో ఆలోచనలు-సందేహాలు మొదలయ్యాయి. తలుపులు తెరుచుకోగానే నా గజిబిజి తలపుల్ని మూసేశాను.

"గుర్తు పట్టారా మాడమ్?" గుండె ధడ్ ధడ్ మంటూండగానే కళ్ళజోడు సర్దుకుంటూ అడిగాను.

నాకేసి, చేతిలోని సూట్ కేస్ ఓసారి వింతగా చూసి

"ఓ! శశీ!! రండి. రండి." నవ్వుతూ ఆహ్వానించింది.

కుశలాలు-వివరాలు పూర్తయ్యేసరికి పది నిమిషాలు గడిచాయి. అనూలోనూ చెప్పుకోతగ్గ మార్పేమీ రాలేదు- కొత్తగా వచ్చిన ఓ కళ్ళజోడు మినహా. కాని మాట్లాడుతున్నప్పుడు పెదవుల కలయిక, ముఖంలో ఆనందాన్ని, ఆశ్చర్యాన్ని, గంభీరతని సెకన్లలో ప్రదర్శించడం వగైరా ఫేషియల్ ఎక్స్‌ప్రెషన్స్ చూశాక ఆమెపై 'దూరదర్శన్' ప్రభావం పడిందనిపించింది.

నా ఊహ రైటే అన్నట్టుగా గది మూల టి.వి. కనబడింది.

"అయితే, ఇప్పుడెక్కడ? ఢిల్లీలో వుంటున్నారా?"

నే జవాబు చెప్పిన ప్రశ్ననే మళ్ళీ అడగడంతో

"అబ్బే కాదు. నల్బంపురం" అన్నాను వెక్కిరిస్తూ.

"ఇంకా ఆ తింగర సమాధానాలు మానలేదా?" నవ్వుతూ అడిగింది.

"ఏం? ఇది నల్బంపురం కాదా?!" అమాయకంగా అడిగాను.

ఆమె చిరునవ్వుకి నా చిరునవ్వే సమాధానమయింది.

"ఈ నల్బంపురంలో కూడా ఉండొద్దా?" ఆమె మౌనంగా వుండడం చూసి అన్నాను.

"ఎవరింటికీ వెళ్ళడం, ఎక్కడా వుండడం మీకు అలవాటు లేదేమో!" ఆనాటి నా అలవాట్లను దృష్టిలో వుంచుకుని చెప్పింది.

"అంటే? వెంటనే వెళ్ళిపొమ్మనా?" అడిగాను కొంచెం ఉక్రోషంగా.

"అహా! ఆతిథ్యం ఇవ్వడం నాకు తెలుసును. కానీ, అందుకోవడం మీకు రాదు" ఆమెకి తెలుసు నాకు మొహమాటమెక్కువని.

"సో. మీ ఆతిథ్యానికి చాలా ఋణపడి వుంటాను" టీ కప్పు కింద పెడ్తూ అన్నాను.

"సోజా? ఏం తీసుకోకుండానే పొగిడేయడం"-నే తినకుండా వదిలేసిన టిఫిన్ ప్లేట్‌ని కిచెన్‌లోకి తీసికెడుతూ అంది.

"మీరే చెప్పాలి" అనేసి చిన్నగా నవ్వాను.

"మహామఖాపులు. మీరీ ఊరు వచ్చారు. ఈ ఊరికి ముప్పు తప్పదు!"

"ఆ ముప్పటూ తీరింది" అంటూ తూర్పు వీధిలో కొంపలంటుకోవడం, తారకరావ్ పరుగెత్తుకుపోవడం గురించి చెప్పాను.

కిల కిలా నవ్వింది.

మా ఇద్దరి మధ్య ఇంకా ఇదివరకటి చనువే వుండడం నాకు ఆనందంగా వుంది.

"మీ మిసెస్ జాబ్ చేస్తున్నారా?" అడిగింది.

"మీ కెందుకీ పల్లెటూళ్ళో ఉద్యోగం? హాయిగా రిజైన్ చేసి మీవారి దగ్గరకెళ్ళిపోక మ్మగా".

" 'ఉద్యోగం' రిజైన్ చేయడానికా? అయితే మీరెందుకు రిజైన్ చేయకూడదు?" ఎదురు ప్రశ్నించింది.

" 'నబల' అన్పించుకోవాలనా?"

"నేను నా తృప్తికోసం బతుకుతున్నాను" దృఢంగా అంది. చురక తగిలినట్లని పించింది నాకు. ఆమెని ఒకరి ఇల్లాలిగా కాక ఇంకా నా 'గరల్ ఫ్రెండ్'గానే చూస్తున్నాను. అలా కూడదేమో?!

అంతలోనే తారకరావ్ ఆహ్వానం గుర్తుకొచ్చింది.

"పి.టి. నాకు 'బీర్బల్-విందు' నిస్తానన్నాడు" అన్నాను. నే ఆశించినట్టుగానే నవ్వుమంది.

జోకులతో మరో 10 నిమిషాలు గడిచాయి. అప్పటికే సాయంత్రమయింది. తారకరామ్‌ని కూడా చూసేసి 8 గంటల ట్రైన్‌లో నేను విజయవాడకు చేరుకోవాలి.

"సో. వెళ్తానిక మరి" అన్నాను లేచి నిలబడి.

ఓసారి కళ్ళలోకి చూసి బిడియంగా నవ్వింది.

ఆ నవ్వుని ఎలా అర్థం చేసుకోవాలో తెలియక

"ఇక వెళ్ళాలిగా!" అన్నాను నాటికేసి చూస్తూ.

"ఇప్పుడే వెళ్ళిపోవాలా?" నెమ్మదిగా వచ్చాయి ఆమె మంచి మాటలు.

"ఉండమన్లేదుగా!" నవ్వుతూ చెప్పాను.

"ఉండిపోకూడదా ఈ పూటకి?"

"ఉండొచ్చు. కాని..."

"ఇది కానీల కాలం కాదు. ఇంకేం అనకుండా వుండిపోండి"

"నే అనుకోని ఆదరణ ఇది. సో తప్పనిసరిగా వుంటాను" మాట్ కేస్ కింద పెడుతూ అన్నాను.

చిరునవ్వుతో కిచెన్‌లోకి నడిచింది.

తలకి స్నానం చేసి ఆమె వంటని తిలకిస్తున్నాను.

"మీ కోసం బీరకాయ వండనా? గుమ్మడి కాయ వండనా?" కొంటెగా అడిగింది.

"మీ కింకా నా టేస్ట్‌లు గుర్తున్నాయన్నమాట"

ఆమెకి తెలుసు నేను ఆ రెండూ తినని.

"బోర్ కొట్టకుండా చెస్ ఆడదామా?" వంట పూర్తయ్యాక అడిగింది.

"అప్పటిలా అరుస్తారా?"

నవ్వుతూనే తన కాయిన్స్ పేర్చుకుంది.

"వైట్స్ నావి" పేర్చుకోవడం పూర్తయ్యాక అన్నాను.

"కాదు. నావే"

"అదిగో అప్పుడే వాదానికొస్తున్నారు"

"నే పేర్చుకున్నాను"

"సమర్థింపా?"

చిరునవ్వే సమాధానం.

"సరే. అయితే నా కాయిన్స్ కూడా పేర్చేయండి." "వైట్స్" ఆమెకి వదిలేస్తూ అన్నాను.

"ఏం? మీకు రాదా?"

"మీకు తెలీదా?" అన్నాను.

ఆ క్షణంలో ప్రభాకర్ మాటలు గుర్తుకొచ్చాయి.

"మీ ఇద్దరికీ పెళ్ళయితే మీ ఇంటికి వచ్చే వాలంటే వాడు చచ్చాడన్నమాటే. దెబ్బలాడు కుంటూనే ఇద్దరూ తినేసి వచ్చిన వాళ్ళే నన్ను వదుకోబెడతారు."

పెదవుల పైకి నవ్వులొచ్చేశాయి.

"నవ్వులెందుకు ఆడండి"- కాయిన్స్ పేర్చేసి అంది.

"ఓడించెయ్‌నా?" ఆట మొదలెడ్తూ అడిగాను.

ఈసారి నవ్వడం ఆమె వంతయింది.

ఓడించెయ్‌నా అని అడిగి ఓడిపోవడం నాకు అలవాటు.

అప్పట్లో ఆమా మాత్రం తక్కువా? బోర్డుమీది నా కాయిన్స్ నే చూడకుండా దాచేసి కావాలని కవ్వించేది.

నే ఓడిపోతానని ఏ మాత్రం అనుమానమొచ్చినా మొత్తం కాయిన్స్ కలిపేసే వాడిని.

పది నిమిషాల మౌనంతో సాగు తోంది ఆట.

జీవితంలో ఇంకోసారి ఆమాతో ఇలా ఆడతానని అనుకోలేదు.


## మీ కోసం

కల్లుకుండకెన్ని ఘనభూషణములేయ
అందులోని కంపు చిందులిడదె!
తులువ వేషమేయ తొలిగుణమేమగున్!
విశ్వదాభిరామ వినురవేమ!




మీ ఆహ్లాదం కొరకు ఈ శీర్షికను సమర్పిస్తున్నవారు:

నాగార్జున ఫైనాన్స్ లిమిటెడ్
నాగార్జున హిల్స్, హైదరాబాద్-500 482. ఫోన్:228654, 37389, 228157.

Imageads - 91

డిగ్రీ పూర్తయిన వెంటనే అనుకోకుండా నాకు ఇంజనీరింగ్‌లో సీటు రావడంతో కేవలం కొన్ని గంటల్లోనే కాన్పూర్ వెళ్ళిపోవడం జరిగింది. వెళ్ళేముందు అమాని కలిసే అవకాశం లేకుండా పోయింది.

వెళ్ళిన కొత్తలో అనుక్షణం అమాయే మనసులో మెదిలేది. ఆ మూడేళ్ళ పరిచయంలోను "నిన్ను ప్రేమిస్తున్నాను" అని ఎందుకు చెప్పలేకపోయానా అని బాధపడేవాడిని.

అసలు ఇంకొన్ని రోజులు పోతే అమాయే అనేసేదేమో "ఐ లవ్ యూ ఫణీ!" అని. అంతటి చనువు వుండేది మా మధ్య.

నిరపోన్నంతా వివరంగా ఆమెకి ఉత్తరంలో వ్రాద్దామా అనిపించేది. కాని ధైర్యం చాల్లేదు. ఏం చేయాలో తెలియక ప్రభాకర్‌కి వ్రాసుకునేవాడిని నా బాధని.

మూడు నెలలు పూర్తవకుండానే వాడి నుంచి బాణం లాంటి ఉత్తరం వచ్చింది.

"అనుపమ 'లవ్ మారేజ్' చేసుకోబోతోంది, నువ్ చేయాల్సినదేమైనా వుంటే వచ్చి చూసుకో" అని సారాంశం.

మతిపోయినట్టయింది నాకు. ఆశ చంపుకోలేక ఆమెతో అన్ని విషయాలు మాట్లాడాలని ఆతృతగా మా ఊరు వెళ్ళాను. అయితే అప్పచేసి ఇంజనీరింగ్ చదివిస్తున్న అమ్మా-నాన్నకి నా పెళ్ళి గురించి ఎలా చెప్పాలో అర్థం కాలేదు.

అప్పటికే కాబోయే భర్త ఆనందరావ్‌తో కల్సి ఆమె ఊళ్ళో షికార్లు కొట్టడం చూశాక నా నిర్ణయాన్ని మార్చుకుని ఆమెకి దూరంగా వచ్చేశాను.

'లవిజ్ ఫెయిర్.' నేను నిజమైన ప్రేమికుడినో కాదో చెప్పలేను కానీ అప్పట్లో ఆమెపై ఎంతో కసిగా వుండేది.

ఆ కసి నంతా చదువుపై చూపించి డిస్టింక్షన్లు కొట్టాను. చదువు పూర్తి కాగానే నీలిమ నా జీవితంలోకి రావడం, ఉద్యోగరీత్యా నేను ఢిల్లీలో స్థిరపడటం జరిగిపోయాయి.

కాని ఇప్పుడిప్పుడనిపిస్తుంటుంది, అనుపమ చేసిన దాంట్లో తప్పేం లేదని. అన్నేళ్ళయినా ప్రభాకర్ ఇప్పటికీ అంటూ వుంటాడు.

"అనుపమ నిన్ను నిండుగా ప్రేమించింది. కాని నువ్వే, ఆమెకి అవకాశాన్ని ఈయలేదు. అందుకే తన దారి తాను చూసుకుంది."

"ఏంటో ఆలోచిస్తూ ఆడుతున్నారు?" రాజుకి చెక్ చెప్తూ అంది.

నవ్వేసి ఊరుకున్నాను.

అప్పటికే నా కాయిన్స్ చాలా పోయాయి. ఆటపై ఆసక్తి తగ్గి విజయాన్ని ఆమెకే వదిలేశాను.

"పి.టి.ని చూసేసి వస్తా" అంటూ లేచాను.

"ఐ పిటీయు వెరీమచ్"

"ఎందుకో?" అడిగాను.

"వచ్చేసరికి మీకు పిచ్చెక్కొచ్చు. అన్నం తినేసి వెళ్తే తట్టుకోగలరు" నవ్వుకుంటూ చెప్పింది.

"పది నిమిషాల్లో వచ్చేస్తా" అని బయటకు నడిచాను.

ఏం చెప్పానో, ఎలా నడిచానో తెలియకుండానే రకరకాల ఆలోచనలతో తారకరావ్ ఇంటి నుంచి వెనుతిరిగాను.

"ఏమిటి? అక్కడికెళ్ళొచ్చి అలా అయిపోయారు. షాక్ తగిలిందా?" నా మొహాన్ని చూసి నవ్వుతూ అడిగింది అమా.

"వినకూడనిది విన్నాను" పెదవి విరిచి కళ్ళు మూసుకుంటూ చెప్పాను.

"నే ముందే చెప్పాను, వెళ్తే మీకు పిచ్చెక్కుతుందని."

ఆమె ముఖంపై ఎప్పటిలా అదే చిరునవ్వు.

నా గొంతులో బాధ. పెదవి విప్పితే మాటలు తడబడేలా వున్నాయి.

"ఆమెని మొగుడొదిలేసి ఉట్నాడు."

అమాని ఉద్దేశించి దళిత అన్న ఆ మాటలు విని పది నిమిషాలు కాలేదు. కొన్ని వేలసార్లు మననం చేసుకున్నట్టుగా అనిపిస్తోంది-

కేవలం మా పాత పరిచయాన్ని దృష్టిలో వుంచుకునైనా అసలు సంగతి నాతో చెప్తావనుకున్నా అమా.

ఆమె నన్ను 'బి ఇన్ యువర్ లిమిట్స్' అన్నా ఫర్వాలేదు. ఆమె సంతోషంగా బతకటమే నాకు కావాలి.

"భోజనం చేస్తూ మాట్లాడుకుందాం లేవండి" కిచెన్‌లోకి నడిచింది.

ఆమెతో కలిసి తింటున్న మొదటి భోజనం అది.

కంచంలో నాకు ఇష్టమైన వంకాయ కూర. కాని మూడ్ లేదు. పొడి మాటలతోనే పక్కపొడి నములడం దాకా వచ్చేశాను.

"మీరిక్కడ, మీ వారు కాన్పూర్‌లోనూ వుండటమెందుకు?" కిచెన్ సవరిస్తుం డగా అడిగాను.

"మీ మిసెస్‌ని తీసుకురాకపోయారా ఇక్కడికి."

"మీరు టాపిక్ మారిస్తే నాకు బాధగా వుంటుంది."

"థాంక్స్! నా కోసం బాధ పడేవాళ్ళూ వున్నారన్నమాట!"

బాల్యంలోనే తల్లిని కోల్పోయిన ఆమె అలా అనడం సహజమే అనిపించింది. క్షణకాలం ఆమె పట్ల వెర్రి అభిమానం.

'అమా అమా నీ కోసం నే వున్నాను' అని చెప్పాలనిపించింది. కాని పెంచుకున్న బాధ్యతలు, ఉన్న పరిస్థితులూ నా గొంతు నొక్కేశాయి. ఇది వరకూ ఇంతే. ఇదే సందిగ్ధంలో దగ్ధమయిపోతూ ఆమెని నాకు కాకుండా చేసుకున్నాను.

"మీరు కాన్పూరెందుకెళ్ళకూడదు?" అడిగాను.

"ఎందుకెళ్ళాలి?"

"అదే, ఎందుకెళ్ళకూడదంటున్నాను."

"నాకిష్టం లేదు."

"ఎందుకు?"

"... ..."

"మీరిక్కడ-అతనక్కడ. ఎంతకాలం ఇలా?"

"నన్ను నిర్లక్ష్యం చేసేవాడి దగ్గరకెందుకెళ్ళాలి?"

"మీది లవ్ మారేజ్ కదా?!" దెప్పినట్టుగా అన్నాను.

"అటుకేసి చూడండి" అంటూ చెయ్యెత్తి చూపించింది.

ఓ జంట చిలుకల ఫొటో గోడకి వ్రేలాడుతూ కన్పించింది.

ఓ సంవత్సరం న్యూఇయర్స్‌డే గ్రీటింగ్‌గా ఆ కార్డుని నేనే ఇచ్చానామెకి. ఫొటో కట్టించిందంటే???

"అరిగిపోయిన డైలాగ్ ఒకటి చెప్పనా?"

ఆలోచనలొదిలి ఏమిటన్నట్టుగా చూశా ఆమెకేసి.

"ఆడది జీవితంలో ఒక్కడినే గాఢంగా ప్రేమిస్తుంది. తాను ప్రేమించినవాడు దూరమయినా సర్దుకు బతికేస్తుంది. అనుభవపూర్వకంగా తెలుసుకున్నాను" అలవ టగా నవ్వింది.

అంటే?? థ్యాంక్ గాడ్! అమా కూడా నన్ను ప్రేమించింది. మేం మామూలు ప్రేమికుల్లా బాసలు చేసుకోలేదు. పార్కులు పట్టుకు తిరగలేదు. కనీసం ప్రేమిస్తున్నట్టుగా ఒకరికి ఒకరం చెప్పుకోలేదు. అయినా మేం ప్రేమికులమే. అనురాగం మా మధ్య ఇంకా వుంది.

"నా పద్దెనిమిదవ ఏట మీతో చెప్పాలనుకున్న మాటలు ఇప్పుడు చెప్పనా?" ఏం మాట్లాడుతున్నానో తెలియని స్థితిలో అన్నాను.

పది క్షణాల మౌనం తర్వాత 'ఇంకా చెప్పరేం!' అన్నట్టుగా చూసింది.

"ఆ రోజుల్లో నిద్రలో మినహా మిగతా టైమ్‌లో ప్రతి క్షణం మిమ్మల్ని తల్చుకుంటూ వుండేవాడిని. ఇప్పటికీ నాలో నేను గొణుక్కుంటూ వుంటాను 'అమా అమా మనం ఎందుకు విడిపోయాం?' అని."

"స్టుపిట్ ఫణీ" చెప్పడం పూర్తి కాకుండానే అరచింది.

"తొలి ప్రేమని చంపుకోలేక ఇంతసేపూ స్నేహితుడిలా ఆదరించాను. ఇంకా ...నటిస్తే...! ...నో! నే భరించలేను" ఉక్రోషంగా వచ్చాయి ఆమె నుంచి ఆ మాటలు. "అమా!?" నివలేనట్టుగా చిన్నగా అరిచాను.

కోరమాండల్
సిమెంట్స్ లిమిటెడ్ వారి భీమ సిమెంట్

"మీరు ప్రేమించిన 'ఆమె'ని దూరం చేసుకున్నారు. మిమ్మల్ని ప్రేమించిన 'నాకు' దూరమయ్యారు."

"అనూ ఏం మాట్లాడుతున్నావో తెలుస్తోందా?" ఆశ్చర్యంతో అడిగాను.

"మీకే తెలియడంలేదు. 'ప్రేయసి'ని-మీ 'ఆరాధ్యదేవత'ని వేరొకడి ఇల్లాలిగా చూడగానే మతి చలించింది" నిసురుగా వచ్చాయి మాటలు ఆమె నించి.

రెండు చేతులతో తల పట్టుక్కూర్చున్నాను.

"ఎక్కువగా నటించకండి. మీ ప్రేమాయణం నాకు తెల్సు. 'దానికి' మీరు వ్రాసిన ప్రేమ లేఖ ఇంకా నా దగ్గే వుంది."

"నే వ్రాసిన ప్రేమ లేఖా!!" నేను ఆశ్చర్యం లోంచి తేరుకోకముందే దూకినట్టుగా మంచం దిగి గోడకి వున్న జంట చిలుకల ఫొటో వెనుక అట్టని బయటకు లాగి "ఈ రైటింగ్ మీదేగా?" అంటూ ఓ కాగితాన్ని నా పైకి విసిరింది.

ఆత్రంగా పేపర్ మడత విప్పాను. ఆ రైటింగ్ నాదే.

స్వీటీ,

ఎవరా అని ఆశ్చర్యపోకుండా ఉత్తరాన్ని పూర్తిగా చదువు. నిన్ను ఎవరు ఎంతగా ప్రేమిస్తున్నారో తెల్సుకోగలిగితే చాలు. పెద్దవాళ్ళ మాటలని దయచేసి నమ్మవద్దు. నీ ఎదురుగా మనసు విప్పి చెపుదామంటే నువ్వు ఆ అవకాశాన్ని ఈయడంలేదు. నీ కోసం ఎన్నో నిందల్ని మౌనంగా భరిస్తున్నాను. నా ప్రతి తలపులోనూ నువ్వే వుంటున్నావ్. నువ్వు 'ఊ' అంటే వున్న అపోహల్ని పోగొట్టి నిన్ను నాదాన్ని చేసుకుంటా. ఇప్పటికే నేనెవరో గుర్తించి వుంటావ్. ఏ మర్మం తెలియని నేనంటే ఎందుకంత కోపం?

ఆలోచించు దరితా, కనీసం నువ్వయినా నిజాన్ని గుర్తించాలి. నిన్ను ఎంతగా ఆరాధిస్తున్నానో తెలుసుకోగలిగితే చాలు.

నువ్ లేకుండా బ్రతకలేని,

... ... ... ... ...

"దీన్ని మీరు నమ్మారా?"

"అది చదివాకనే నా పెళ్ళి కుదిరింది" వ్యంగ్యంగా అంది.

నా 'ప్రేమ' విఫలమవడానికి కారణం నా పిరికితనమే అనుకున్నాను ఇంతకాలం. కాని ఆమె 'అనుమానం' సంగతి కలలో కూడా ఊహించలేదు.

బాధ, కోపం, ఆవేశాల కలయికతో విరక్తిగా నవ్వుకున్నాను.

అరగంటసేపు మాటలూ, వాదనలూ తర్వాత అది తారకరావ్ కోసం నే వ్రాసిన ప్రేమ లేఖ అని అనూ తెల్సుకుంది.

నవ్వుతూ వుండే మొహం విషాదంగా మారిపోయింది.


ఐదు నిమిషాల నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ అడిగాను.

"మీది లవ్ మారేజ్ అని విన్నాను. ఎందుకు విడిపోయారు?"

టవల్‌తో ముఖం తుడుచుకుని చెప్పసాగింది.

"మీరు కాన్పూరెళ్ళాక చదువు ముగించుకుని 'ఆనందరావ్' స్టేట్స్ నుంచి తిరిగొచ్చాడు. పరిచయపూర్వకంగా అప్పుడప్పుడు మా ఇంటికి వచ్చేవాడు. మా నాన్నగారికి బాగా నచ్చాడు. కాని నా మనసు మీ చుట్టూ తిరుగుతోందని తెల్సుకున్నాక ఆయన ఈ ఉత్తరం చూపించి నన్ను మందలించారు. ఒక్క మాటయినా చెప్పకుండా కాన్పూరెళ్ళిపోయిన మిమ్మల్ని నమ్మాలనిపించలేదు. తెలివితక్కువగా లేనిని ఊహించుకుని మీపై ఆశలు పెంచుకున్నందుకు నన్ను నేనే తిట్టుకుని ఓ బొమ్మలా మారిపోయాను. ఆనంద్ జోకులేస్తే పడీ పడీ నవ్వాను. షాపింగ్‌లో ఓసారి హెల్ప్ చేయమంటే అతడి కూడా ఊళ్ళో తిరిగాను. అంతే. మర్నాటికల్లా లవర్స్‌గా పాపులరైపోయాం మన ఊళ్ళో. ఇదంతా నాన్నగారి సంతోషం కోసమే అనుకుంటూ నాకు నేనే ఓ త్యాగమూర్తిలా ఫీలయిపోయాను అప్పట్లో."

"పెళ్ళయి కాపురానికెళ్ళాక తెల్సింది అతడికి స్టేట్స్‌లో ఇంకో ఫామిలీ వుందని. అతడి దృష్టిలో సెక్స్ అనేది ఫాషన్. ఒక ఎంగిలి లాంటిది. ఆకలి




పెరిగిపోతే ఎంగిలి తప్పుకాదుట. కొత్త కొత్త నిర్వచనాలు చెప్పి 'నిన్ను నిర్లక్ష్యం చేయను అనూ' అంటూ ఆమెని పర్మనెంట్‌గా అపార్ట్‌మెంట్‌లోకి తెచ్చేశాడు. సర్దుకెళ్ళడం నాకు రాలేదు. అంతే. ఇలా దూరంగా వచ్చేశాను."

"ఎంతకాలం ఇలా అందరికీ దూరమయి అశాంతిగా బతకడం?" అడిగాను.

"పోనీ, మీరు పెళ్ళి చేసుకుంటారా? ప్రశాంతంగా బతికేస్తాను" నవ్వుతూ అంది.

"కొన్ని కొన్ని ఊహలకే పరిమితం అనూ. నా పిరికితనం కారణంగా శిక్ష నీదయింది."

" 'తప్పు' అప్పటి పరిస్థితులది. శిక్ష నాకై నే వేసుకున్నది" ధీమాగా అంది.

మాటి మాటికీ మనుష్యుల్ని బలహీనులుగా చేసే ఈ 'పరిస్థితుల్ని' ఎలా ఎదుర్కోవాలి? ఈ దేశంలో స్త్రీగా పుట్టడమేగా ఆమె చేసిన తప్పు? పిచ్చి ఆలోచనలతో మెదడంతా నిండిపోయింది.

"ఎప్పట్నుంచో నా మనసులో వున్న కోరికని ఇప్పుడు ధైర్యంగా చెప్తున్నాను ఫణీ! అప్పటిలా పిరికిగా ప్రవర్తించవ్‌గా?"

నవ్వించడం మానేసి నమువుగా అడిగింది.

ఏమిటన్నట్టుగా ఆశ్చర్యపోతూ చూశాను.

"ఉపోద్ఘాతాలేం లేకుండా సూటిగా మనసులోని మాట వదిగేస్తున్నాను ..." అంటూ ఆమె అన్న ఆ మాటలకి నా గుండె చప్పుళ్ళు నాకే వినిపించాయి.

"ఈ జీవితంలో మొదటిసారి ఎలాగో గెలవలేకపోయాం. కనీసం సెకండ్‌హాండ్‌గా నైనా కలిసి గెలిచామని తృప్తిపడదామా?" ఆలోచిస్తూ అన్నాను.

"నీ ప్రతి రూపం నాలో పెరగాలి ఫణీ! అది చాలు. ఈ జీవితానికి బోలెడు కాలక్షేపం. నీ బిడ్డని కన్న'తల్లి'గా జీవితాంతం తృప్తిగా బ్రతికేస్తాను" మెరిసే కళ్ళతో మురిసిపోతూ అంది. క్షణంలో మామూలు మగాడిగా మారిపోయాను. గర్వంతో కూడుకొని వున్న చిన్ని నవ్వుతో నా పెదవులు విచ్చుకున్నాయి. మూగగా ఆమెకేసి చూశాను.

తలవంచుకుని పాల నవ్వులు కురిపిస్తోంది.

ఆ నవ్వులో-అదే గిలిగింత. అప్పటిదే ఆ కవ్వింత.

'తృప్తి' అనే పదాన్ని పదే పదే విన్నాను ఆరాత్రి ఆమె నోటి వెంట.

మర్నాడు వద్దన్నా వినకుండా తలంటుపోసి ఓ బట్టల మూట పెట్టింది. 'ఈ జీవితంలో అనూని ఇంక చూడకూడదట'. బరువెక్కిన హృదయంతో సబ్బంపురాన్ని వదిలేస్తూ ఆమెకిచ్చిన వాగ్దానాన్ని గుర్తు చేసుకున్నాను.

నెల రోజుల తర్వాత డాక్టర్ కుశలప్రసాద్ అన్న మాటలు విని అవాక్కయ్యాను.

"మిస్టర్ ఫణీ! మీకు భయంకరమైన సుఖవ్యాధి తగిలింది. ఎందుకైనా మంచిది ఓసారి పూనే వెళ్ళి ఎయిడ్స్ పరీక్షలు చేయించుకోండి."

◆


కోరమాండల్ సిమెంట్స్ లిమిటెడ్ వారి భీమ సిమెంట్